# అతిసర్వత్ర వర్జయేత్

ఆవేళ మా వారెందుకో చాలా హుషారుగా వున్నారు.

బహుశా హైకోర్టు వాళ్ళు యువర్ వర్క్ ఈజ్ సాటిస్‌ఫాక్టరీ అనుంటారు. లేకపోతే ఈ మధ్య మీ జుత్తు నల్లగా కనిపిస్తోందని వాళ్ళ ఎడిషినల్ జడ్జి అన్నైనా ఉంటాడు. అదీ ఇదీ కాకపోతే ఎవడో దిక్కుమాలిన సాక్షిని అల్లరి పెట్టేస్తే వాడు పెయింట్ అయిపోయుంటాడు. అదేంవిటో ఆయన కదో సరదా. ఏ వకీలునీ ప్రశ్నలు వెయ్యనివ్వరు, క్రాస్ ఎగ్జామిన్ చెయ్యనివ్వరు. ఆర్గ్యుమెంట్ చెప్పనివ్వరు.

రెండు వైపులా ప్రశ్నలు తనే వెయ్యడం, ఆర్గ్యుమెంట్ కూడా తనే చెప్పేసుకోవడం ఆయనికి సరదా "ఆ వకీళ్ళు బోలెడు డబ్బు పుచ్చుకుంటారు కదా. మీ కెందుకీ శ్రమ. హాయిగా వాళ్ళు చెప్పేదేదో విని రెండు ముక్కలు రాసిపోక" అని నాలాంటి వాళ్లెవరైనా అంటే యుద్ధం చెయ్యనని నేలని చతికిల బడిన అర్జునుడి వేపు శ్రీకృష్ణుడు చూసిన చూపొకటి చూసి వెంటనే గీతా బోధకి ఉపక్రమిస్తారు. కృష్ణుడు గీతకి అంతం ఉంది కాని మావారి గీతకి అంతం లేదు. అదేవంటే "ఆ కృష్ణుడికేం తెలుసు నా మొహం! పిల్లనగ్రోవి వాయించుకోడం ఆడపిల్లల్తో సరసాలాడ్డం తప్ప. చేతనైతే

ఒక్క సెషన్సు కేసు విచారించమను. చేతనైతే ఒక్క కేసులో ఒక్క సాక్షి చేత నిజం చెప్పించమను. మొన్న మర్డర్ కేసులో చచ్చినవాడి కొడుకు అంతా తను చూసి నట్టు చెప్పేస్తున్నాడు. వాడిస్తున్న ఖూనీ వివరాలు చూస్తుంటే వీడే చేశాడేమోనని పిస్తుంది పాపం ఆముద్దాయి ప్లీడరు పాతకాలం మనిషి. ముద్దాయి ఎప్పుడు కొట్టేడు? ఎక్కడ కొట్టేడు? అంటూ చచ్చు ప్రశ్నలు వేస్తూ వుంటే ఆ సాక్షి ముండాకొడుకు అతన్ని ఛెడీ ఫెడీ మని అబద్ధా లతో మాతి మీద కొట్టేస్తున్నాడు. ఇదిలాక్కాదని ఆ ప్లీడరుని ఆగమని నేను తలా తోకా ముసిపెట్టిరెండు ప్రశ్నలు వేసేసరికి ఆ సాక్షిగాడు ముందు మంచినీళ్ళు అడిగేడు. మరో రెండు వేసేసరికి మంచినీళ్ళడగలేదు. మూర్ఛపోయేడు..." అంటారు.

"అయ్యో? తమ కోర్టుకి వాడు సాక్ష్యం చెప్పడాని కొస్తాడు కాని మూర్ఛపోవడానికాదు." అంటే "రాస్కెల్ మళ్ళీ పెళ్ళాం దగ్గిర కూడా జన్మలో అబద్ధం ఆడకుండా చేసేసెను వెధవని. వాడి నోటికొచ్చిన కూతను కూస్తే నమ్మ డానికి, నేనేం జడ్జి ననుకున్నావా? జడ్జి వెధవ ననుకున్నావా? ఒకడ్ని మూడు చెరువుల నీళ్లు తాగిస్తే మరి వారంరోజులు ఎవడూ నోరు విప్పడు" అంటూ కాలరు సవరిస్తారు. మొదట్లో నేనూ సరదాకో, చిన్నతనం వల్లో అతనితో వాదించేదాన్ని, కాని యిప్పుడు మానుకున్నాను. నా వనైతే చాలు ఎవ రెలా పోతే నాకేం అన్న స్టేజ్ కొచ్చేసేను.

అసలు మాయింట్లో ఆయన్ని ఎవరూ ఎప్పుడూ ఏమీ

అడగం. ఎందుకంటే పొద్దున్నే అడిగితే "తెల్లారకుండా ఏమిటి వెధవ గోల? అయినా ప్రతిదీ నాతో చెప్పడం ఎందుకు? మీ యిష్టమొచ్చినట్టు ఏడవండి," అంటారు. పోని కోర్టుకు వెళ్ళే ముందు చెప్తే "ఐ టోల్డు యు సెవరెల్ టైమ్స్‌నాట్ టు డిస్టర్బ్ మి విత్ యువర్ సిల్లీ థింగ్స్ వెన్ ఐగోటుది కోర్ట్ అంటారు. పోనీ సాయంత్రంచేప్తే "చచ్చి చచ్చి ఇంటికొస్తే ఓ కప్పు కాఫీ, ఓ సిగరెట్టూ పడీక" ఏవండీ పెద్దదాని ఫీజు కట్టాలి. ఏవండీ ! చిన్నిగాడు సినిమా కెళ్తాడుట అని వెధవగోల కాన్ట్ యు మానేజ్ దీజ్ స్మాల్ థింగ్స్? లేకపోతే నువ్వేం గృహిణివి? చేతకాకపోతే 'సర్ ఐ ఆమ్ ది మోస్టు ఇన్ఎఫిషియంట్. ఇన్ కాంపిటెంట్ హౌస్ వైఫ్—నాట్ హౌస్‌వైఫ్' అని కాయితం రాసిసంతకం చేసి యిచ్చి యిల్లు ఎలా నడుపుతానో చూసుకో" అంటారు. ఇంక రాత్రి పడుకోబోయేముందు—"అమ్మా, తల్లి ! నీకో నమస్కారం నీ బాబుకి పదివేల నమస్కారాలు. నోరు మూసుకు పడుకున్నావా, సరే. లేకపోతే చెప్పు కోర్టుకి పోయి పడుకుంటాను. పొద్దున్న నుంచి రాత్రిదాకా చిన్నదానికి ఫీజుకట్టాలి. పెద్దదానికి పడిశం పట్టింది అంటూ వెధవ సమస్యలూ నువ్వూను. దానికి పడిశం పడితే నేను చేసేదేముంది. నేనేం పడిశాన్నా ఆస్ప్రోనా ! నోరు మూసుకు పడుకో—" అంటారు.

పిల్లల పరీక్షు ఫీజులు, పడిశాలూ తప్ప నాకేం సమస్యలుంటాయి? నేనేం సిరిమావోనా? గోల్డామీర్‌నా? అంతకంటే పెద్ద సమస్య లుండటానికి. దేశంలో జడ్జీలు అంతా

ఇలాగే ఉంటారో లేక నా నోములపంట ఒక్కటి మాత్రం ఇంతో తెలియదు. ఏది ఎలావున్నా మా యింట్లో ఎవరమూ ఆయన్ని అనవసరంగా ఏ విషయంలోనూ కదపం.

కాని యిప్పుడు మాత్రం అతనితో సంప్రదించక తప్పదు. దేశంలో బంద్ మూలాన్ని పిల్లలు కాలేజీకి వెళ్ళే ముణ్ణెల్లయింది. వాళ్ళ కాళ్లు గుంట్లుపడిపోయాయి. అప్పో సప్పో చేసి కొన్న వారు చేతిలోవుంది పెట్రోల్ బంక్‌లో అరువుంది. అంచేత ఏ ఊరైనా తప్పక వెళ్ళక పోతే పెళ్ళిళ్ళు కాకుండానే సన్యాసుల్లో కలిసిపోతామని పిల్లలు నాకు ఆ వుదయం ఆఖరి వార్నింగ్ ఇచ్చేశారు.

అంచేత ఆవేళ నెమ్మదిగా ప్రారంభించేను. ముందుగా మాంచి కాఫీ, ఓ సిగరెట్టు పాకెట్ సమర్పించుకొని, "వచ్చే వారం శెలవలు కదూ?" అన్నాను.

పసికట్టడంలో వేటకుక్కలాంటివారు.

"స్కీకా, మీ నాన్నకా?

"మీాకు"

కోర్టు విషయాలు మాటాడని టైములో మా నాన్నని నన్ను కలిపిగాని, విడివిడిగా గాని చెప్పడం వారి హాబీ!"

"చాలారోజులనుంచి ఎక్కడికీ వెళ్ళలేదు. ఈ శెలవల కైనా ఎక్కడికైనా పోధాం అని పిల్లలు ఒకటే గోల పెట్టే స్తున్నారు."

"అంటే నీకు పాపం యిష్టంలేదన్నమాట."

"పోనీ ఈసారి ఎక్కడికైనా పోదాం"

"మీ పుట్టింటికా !"

"సాగరో, మరే వూరో పోదాం అంటున్నారు."

"ఏం ! మనియార్డరేమైనా వచ్చిందా మీ నాన్న దగ్గర్నించి."

ఎంత చంపుకుందామనుకున్నా నాలో చేతకాని పౌరుషం చావనంటోంది. తరువాత తల వాచిపోయినా సరే ముందు గింజుకుంటాను. "మా బావుంది. ముచ్చట, మీరూ మీ పిల్లలూ వూర్లు తిరగటానికి మానాన్న ఎందుకిస్తారు?"

"ఏమో ! పాపం నా కూతురు పరమచేతగాని చవటని కట్టుకొని తెగ కష్టాలు పడిపోతోంది. ఏదో కొంత విశ్రాంతి ఇద్దాం అనుకోవచ్చును. ఎంతైనా పితృహృదయం కదూ పాపం !"

"చావో, రేవో చెప్పేస్తే మేకల్లోకి పోతానందిట వెనకటికెవర్తో యస్. ఆర్. తో చెప్పేసే పోతాను. పని చేసుకోవాలి." లేచి నిల్చున్నాను. సీరియస్‌నెస్ మొహం మీదకి తెచ్చుకొని అదే మా మూలుగా అయితే "పోతే పో. అడిగేదానివి నీకే అంత తిక్కైతే నాకెంత వుండాలి. ఓ సరసం లేదు, చట్టుబండలూ లేదు. ఒట్టి మానుని కట్టుకున్నాను." అని తనే లేచి పోయేవారు. ఇప్పుడు అలా లేవ లేదు సరికదా రెక్కపుచ్చుకుని లాగి కుర్చీలో కూలేసి "కూర్చోవే బాల త్రిపురసుందరీ ఆడదానికి ఒక్క పాట

ప్రత్యం చాలదు. పతిభక్తి కూడా వుండాలని ఎన్నిసార్లు చెప్పాలి? సరేకాని యింత చిన్న విషయానిక్కూడా నా సలహాలే కావాలా? యు ఆర్ ఎ గ్రాడ్యుయేట్ ఎండ్ ఎ రైటర్ నువ్వు, పిల్లలు ఆలోచించుకొని ఎక్కడికంటే అక్కడికే పోదాం" అన్నారు నవ్వుతూ.

నేను అంతవరకూ ఆరోగ్యంగానే ఉన్నాను. కాని అప్పుడు నాకు ఏమిటో మావారు రెండు మూడు ఆకారాలుగాను, నేల పైనా ఫేను కిందా కనిపించడం ప్రారంభించేరు. నాతో మాట్లాడుతున్నది యింకెవరో కాదుకదా? కాదు సందేహంలేదు,అధికార్లు యింకేదో కాదు ప్రమోషనుయిస్తా నన్నారేమో! కాని మొన్నేకదా ప్రమోషనొచ్చింది. మళ్ళీ ఏమిటో! ఏమో అధికార్ల లీలలు ఎవరికి తెలుసు! అధికార్ల లీలలు చిత్రమైన వైతే మావారి లీలలు విచిత్రమైనవి. వారేవా అని మన యిష్టమొచ్చినట్లు మాట్లాడితే పిలక సాగిపోతుంది. అంచేత ఎంత చనువిచ్చినా నేను తీసుకోను. తిరిగి చస్తే కలలోకూడా హాస్యమాడను.

"మీరే ఏదో ఒకటి చెప్పండి మీ రెక్కడికంటే అక్కడికే."

"ఔనే అపర సావిత్రీ. పాపం నా మాటంటే ఎంత గురి!"

నేను కుర్చీలోంచి లేచి పోబోయేను. అసలు మాటకి సమాధానం చెప్పకుండా ఆగ్రోజులు ఏకబిగిని మాటాడుతారు, నేను నిజంగానే పోతున్నానని పసికట్టేరు,

"కూర్చో పాపం అలసిపోయావు అడిగి అడిగీ. అయితే మన జగన్నాథం వూరు పోదాం ఏమంటావ్ ?"

"ఏ జగన్నాథం ?"

"లోకంలో లక్ష జగన్నాథా లుండొచ్చు కాని నీకూ నాకూ తెలిసినది ఒక్కడే నా చిన్ననాటి ఫ్రెండ్. మనం పెళ్ళయిన తర్వాత ఒక్కసారే వెళ్ళేం. అదీ ఇద్దరు పిల్లలు పుట్టేక. ఇప్పుడు నలుగురయ్యారు కదూ మరోసారి వెళ్దాం. ఆరుగు రయ్యేక మరో...

"నేను ఇంట్లోకి వెళ్ళిపోయేను, సర్రున. అక్కడే వుండి నేను రానని వాదించి నెగ్గలేను... వెళ్ళడానికి ...... అమ్మో ! అంతకంటే అడవికి పోతే నయం. పాకిస్తాన్ పోతే నయం. జగన్నాథం మావారి బెస్ట్ ఫ్రెండ్ కాబట్టి ఆయనకేం ఫర్వాలేదు. కానీ నా గతీ పిల్లల గతీ ! ఇంతకీ జగన్నాథం రాక్షసుడూ కాదు రావణాసురుడూ కాడు. నిజం చెప్పాలంటే మంచివాడు. కాని అతని తండ్రి... అసలు కథేవిటంటే.

# 2

పదిహేనేళ్ళ క్రింద ఒకసారి జగన్నాథంవూరు వెళ్ళేం అప్పుడు మాకు ఇద్దరే పిల్లలు. పావుగజం ఒకర్తీ, అరగజం ఒకర్తీను. వాళ్ళది పల్లెటూరవటంవల్ల చుట్టూ తోటలూ, పొలాల్లూ వుండటంవల్లా యీ వూరుకంటే ప్రశాంతంగా

వుంటుందిలే అనుకున్నాం. మేము బస్సు దిగ్గానే మమ్మల్ని జగన్నాథమే రిసీవ్ చేసుకున్నాడు రెండు రిక్షాల్లో యిల్లు చేరేం. గుమ్మంలోనే ఒకాయన తెల్ల పంచా, తెల్ల లాల్చీతో ఉన్నాడు. లాల్చీ పీకదగ్గర గుండీకూడా పెట్టేసుకున్నాడు. భుజంమీద తువ్వాలు అలంకారంగా వుంది. అతనే జగన్నాథం తండ్రి రామారావుగారట మనిషిని చూస్తే నలభై ఏళ్ళుంటాయేమో ననిపించింది. కాని జగన్నాథానికే ముప్పై దాటేయి. అప్పటికి ఇనప గునపం వీపుకు కట్టేసుకున్న వాడిలా రామారావు మంచి కరెక్టుగా వున్నారు. కుశలప్రశ్నలయ్యేక లోపలి కెళ్ళేం. మా కోసం ప్రత్యేకంగా మేడమీద గది కేటాయించేరు. జగన్నాథం మా వారు చిన్నప్పటినుండి ప్రాణ స్నేహితులు. యింకేం వారంరోజులూ హాయిగా బతకొచ్చు అనుకున్నాను, పొద్దున్నే పిల్లలకోసం తెల్లారకుండా లేవడం. ఆదరా బాదరా పరిగెత్తి వంట చేయడం అంతా రన్నింగ్ రేస్‌లా వుంటుంది—మా ఇంట్లో; ఈ వారం ఏ బాధా వుండదు. నిద్రవచ్చినప్పుడు పడుకోవచ్చు. ఆకలేసినప్పుడు అన్నం తినొచ్చు. పైగా నాకొక తీరని కోరిక వుండేది. రోజూ నా కాఫీ నేనే కలుపుకొని తాగాలి. అలా కాకుండా నేను మొహం కడుక్కోగానే ఎవరైనా కాఫీ ఇస్తే పేపరు చదువుకుంటూ కాఫీ తాగాలని నా చిరకాల వాంఛ అది యీనాడు తీరబోతోంది. న్యాయంగా ఏడాదికోసారైనా ఆడవాళ్ళకి ఈమాత్రం శలవు యివ్వని మొగాళ్ళు వట్టి సెల్ఫిష్ ఫెల్లోస్. ఆ రాత్రి హాయిగా పడుకున్నాను.

నిద్రలో ఎవరో పిలిచినట్టయి లేచి కూర్చున్నాను. మెట్లమీంచి కాబోలు జగన్నాథం చెల్లెలు సీత నన్ను పిలుస్తోంది. కళ్ళు తెరిచి చూద్దునూ! ఇంకా బాగా చీకటిగా వుంది. కొంపదీసి ఎవరికీ ఏమీ అవలేదు కదా! లేకపోతే ఇంత తెల్లవారు జామునే ఎందుకు లేపుతుంది? టైము చూసేను. ఇంకా నాలుగు కూడా కాలేదు. గాభరాగా లేచి క్రిందకి వెళ్ళేను. ఏం కొంప మునిగిపోయిందోనని నన్ను చూసిన సీత "మొహం కడుక్కోండి ఒదినగారూ" అంటూ బాత్ రూమ్ చూపించింది. ఇందుకా యింత తెల్లవారకుండా లేపింది! మళ్ళీ ఎంత పరాయి పిల్లయినా ఆ అమ్మాయి మీద నాకు మహాకోపం వచ్చేసింది మళ్ళీ పోయి పడుకుంటేనో. అప్పుడు గాభరాలో తెలీలేదు కాని చలికి కాళ్లు కర్రలై పోయాయి. కర్రకాళ్ళ వాళ్ళలాగా ఒంగలేకపోతున్నాను లాభం లేదు. నెమ్మదిగా జారేయాలి. ఇంతలో వాకిట్లో నూతిలోనుంచి నీళ్ళు తోడుతున్న చప్పుడు "సీతా, ఆ అమ్మాయి లేచిందా? లేపు లేపు. తెల్లారకుండానే లేస్తేనే ఆరోగ్యం. ఈ గాలి తగిల్తేనే మనిషి ఒళ్ళు గట్టి పడుతుంది. వాళ్ళ పిల్లల్ని, అతగాడ్ని, మీ అన్నయ్యని కూడా లేపు వయసులో వున్న ఆడపిల్లవికదా. చకచకా నడవక ఏమిటా యేనుగు నడక?" అన్న రామారావుగారి కేకలు వినిపించాయి. అతను ఆ ఊరు ఎలమెంటరీ స్కూలు హెడ్ మేష్టరు. మేష్టరవడంవల్ల ఎప్పుడూ ఎవరో ఒకరిని కేకలెయ్యడం అలవాటై పోయింది.

మళ్ళీ పడుకుందామన్న ఆలోచన విరమించి సీతని

కేకేశాను. రాత్రి మా బేగ్ ఎక్కడ పెట్టారో చూడమని. అందులో టూత్ బ్రష్, పేస్ట్ వున్నాయనీ. రామారావుగారివి పాము చెవులు "ఇదిగోమ్మా! అమ్మాయీ నీ పేరేవిఁటన్నావ్? సుందరమ్మా. సరే సరే. నా మాటవిని వేపపుల్లతో పళ్ళు తోముకో. ఏముంది ఆ పేస్ట్‌లో అసలు ఈ కాలం వాళ్ళకి ఆరోగ్యం గురించిన ఆలోచన అసలు లేదు. మన పెద్దవాళ్ళు చూడు నూరేళ్ళు పైన బతికేవారు. అదీ ఎలా? పదేళ్ళ పిల్లడికంటే చురుగ్గా. మీరు చూడూ! ఒక్కరైనా సరిగ్గా నిల్చో గలుగుతున్నారా! అర గడియ కూర్చోగలరా? ఎచ్చే లాభం లేదమ్మా. ఇక్కడున్నన్నాళ్ళూ నా మాట విన్నావంటే తరువాత నీకే అలవాటై పోతుంది. సీతా ఒదినకో వేప్పుల్ల యియ్యమ్మా" అంటూ ఆ పూట పాఠం ఆపి లోపలి కెళ్ళేరు. నాకు ఆ వేపపుల్ల నోట్లో పెట్టుకోగానే వారం రోజుల కింద తిన్న అన్నంకూడా వాంతి అయిపోతుందేమో ననిపించింది. ఈ లోగా ఎప్పుడొచ్చారో మా వారు నా వెనకాలే వేపపుల్ల నములుతూ నవ్వుతున్నారు నన్ను చూసి. ఈయన రాక్షసుడు కాకపోతే చెరుకు ముక్క నమిల్నట్టు ఎంత చక్కగా నములుతున్నారో ఆ ముష్టి వేపపుల్ల! నేను వెంటనే గబగబా అయిందనిపించేశేను. తరువాత స్నానం చేసినప్పుడు పేస్టుతో తోముకోవచ్చునని.

పోనీలే లేస్తే లేచేను. కొంచెం వేడి వేడి కాఫీ తాగితే ఒంట్లో వెచ్చదనమన్నా వస్తుంది అనుకుంటూ వంటింట్లోకెళ్ళి కూర్చున్నాను. జగన్నాథం తల్లి ఏదో పని చేసుకుంటున్నది. నన్ను చూసి అరగజం పొడవున్న గ్లాసు

తీసుకొచ్చి నా చేతికిచ్చింది. ఆ గ్లాసులో రమారమి నిండా పాలున్నాయి. గ్లాసు చురుకిపోతోంది. గబుక్కున కింద పెట్టేసి "పిల్లలింకా లేవలేదండీ" అన్నాను. అతి ఎపాల జిమకోగా నాకు కాఫీ ఎలా అడగడమో తెలీక. సీత కల్పించి చిన బావ్రన్ను. పిల్లలకి వేరే వున్నాయిలే. ఆపాలు నీకే తాగు" అందావిడ. ఏమిటి? దగ్గిరగ్గిర లీటరు పాలు. నేను తాగాలా? పురుట్లో తప్ప చసే పాలు తాగనే! అప్పుడైనా ఏడిచి మొత్తుకొని తర్వాత కాఫీ ఇస్తానన్న ప్రామిస్ తీసు కొని తాగేదాన్ని నాకేందారి? సమయానికి పిల్లలన్నా లేవ లేదు మా వారికి సగం ఇచ్చేస్తె. "వెళ్ళేరి సీతా?" అన్నాను. అలా తిరిగొస్తానని వెళ్ళేరండి. పరమ దొంగలు ఏ హోటలుకో పోయి కాఫీ తాగేస్తారు. నేనసలు కాఫీ తాగందే ఏపని చెయ్యను. కాఫీ మాట దేవుడెరుగు. ముందు పాలు మాటేమిటి? మా కుక్కనైనా తెచ్చేనుకాను. మొత్తానికి పాల ఘట్టం గడిచిందనిపించేను. సగం తాగి మిగిలిన సగం గ్లాసు కడిగే మిషమీద బాత్ రూమ్‌లో పార బోసేను అయినా యింకా తెల్లారలేదు. ఇప్పటినుంచీ ఏం చెయ్యడం! "స్నానం చేస్తారా?" అంది సీత నా ఆలోచ తెలిసినట్టు. మా యింట్లో నా స్నానం పొద్దున్న పది గంటలకే. ఈ లోపున ప్రపంచం మునిగినా నేను మునగను. ఈ తెల్లవారుజామున స్నానం బాధ పడలేకే నా పెళ్ళికి పురోహితుణ్ణి బతిమాలి రాత్రి ముహూర్తం పెట్టించు కున్నాను. అలాంటిది ఈ తెల్లారుజామున అరిచెయ్యి కని పించని ఈ చీకట్లో, మంచుకి కూడా నోరు తెరవలేని ఈ

చలిలో స్నానమా ? తరువాత చేస్తానులే అనబోయేను, ఆ ఇంట్లో అందరికీ నేనేవిఁటిచేస్తానో ఏఁవిఁటి అంటానో ముందుగానే తెలిసేట్టుంది. వెంటనే రామారావుగారు "చేస్తారా అనడుతావేమిటే అమ్మాయి చెయ్యక ఏం చేస్తారు. స్నానాలు చేసి ఇద్దరూ కలిసి ముగ్గులు పెట్టండి ఇంటికీ. ఒంటికి మంచిది" అనేసి మనుమల్ని కావాలనే అన్నట్లు వాకిట్లోనే కుర్చీమీద కూర్చున్నారు ఆ క్షణం సేపట్లోనే నా కొక విషయం బోధపడింది ఆ యింట్లో ఆయన మాట సుగ్రీవాజ్ఞ.

అతనిది వళ్ళా? ఒకుమ్మురోళ్ళా? ఎప్పుడు చేసేశాడో స్నానం చేసేసి కొత్తపంచె కట్టుకొని వాకిట్లో కుర్చీలో బనియనైనా తొడుక్కోకుండా రంచనుగా కుర్చీలో మేకు దిగ్గొట్టినట్టు కూర్చున్నాడు. అంతలోనే కోపంలోనూ ఉక్రోషం నన్నని నవ్వు మెచ్చుకోకుండా వుండలేకపోయేను. ఆసనాలు కూడా వేస్తాడు కాబోలు. అతను ఆసనాలు వేసినా, పిల్లి మొగ్గలు వేసినా నాకు ఒకటే నన్ను వెయ్యమనకుండా ఉంటేచాలు. వచ్చే జన్మలో అతగాడి కడుపున పుట్టమన్నా పుడతాను.

చేసేది లేక బట్టలు తీసుకొని బాత్‌రూమ్‌లో పెట్టి "నీళ్ళ పొయ్యి ఎక్కడుంది సీతా! నీళ్ళు నేను తోడు కుంటాలే" అన్నాను. "నీళ్ళ పొయ్యి ఏవిఁటి?" అంది. రావణాసురుడు 'యజ్ఞ గుండం ఏది?" అనడిగితే మునీశ్వ

రుడు ఆశ్చర్యపోయినట్టు ఆశ్చర్య పోతూ "వేడి నీళ్ళు కాచరా?" నా కప్పుడే వంట్లో వణుకు ప్రారంభించింది. "లేదండీ మేమంతా ఎప్పుడూ చనీళ్ళే చేస్తాం. చన్నీళ్ళె ఆరోగ్యంట. మా నాన్నగారు చెప్పేరు. అదిగో ఆ టబ్‌లో వున్నాయి". అని తలుపు చేరవేసి వెళ్ళిపోయింది ఆ పిల్ల ఆ పిల్ల అలవాట్లు అన్నీ ఈ ప్రకారమే వుంటే గుమాస్తా గాడిని కట్టుకున్నా ఇల్లు ఇంద్రలోకం చేసేగలదు.

చీకటి బాత్ రూమ్‌లో నిలబడ్డాను చల్ల గచ్చుమీద? అరికాళ్ళు కన్నాలు పడిపోతూన్నట్టనిపించింది శలవలూవద్దు, విశ్రాంతీ వద్దు మా యింటికి పారిపోతే? ఈ చలిలో మంచు లాంటి నీళ్ళు స్నానవా? అసలు నేను మళ్ళీ స్నానం చేసి బతికి బట్టకడతానా? నా ఖర్మకొద్ది జగన్నాధం భార్య ఊళ్ళోలేదు. పురుటికని పుట్టింటికి వెళ్ళింది లేకపోతే ఆవిడ్ని బతిమాలి నా మట్టుకు దొంగచాటుగానైనాగిన్నెడు వేనీళ్ళు పెట్టించుకొనేదాన్ని ఏదైతే అదే అయిందని అరిచెయ్యి నీళ్ళలో పెట్టాను. ఎలక్ట్రిసిటీ షాక్ లా కొట్టింది. తర్వాత నా అరిచెయ్యి ఉన్న ఫీలింగ్ పోయింది. అదేరోజు అక్కడ్నించి మకాం ఎత్తేకపోతే నా శవాన్ని ఆ ఊరునుంచి తీసుకెళ్ళాల్సి వుంటుంది. వారంరోజులు ఉందామని వచ్చి అప్పుడే వెళ్ళి పోవడం ఎలా? పెద్ద కడుపునొప్పి వచ్చిందని పొద్దు ఎక్కగానె అబద్ధం ఆడితే మా ఊరో, ఏ ఊరో డాక్టరు దగ్గరకి తీసుకువెళ్తారు, ఈ ఆశరాగానె అంతవరకూ చచ్చిపోయిన అరిచెయ్యికి మళ్ళీ ప్రాణం వచ్చింది, కానిఅంతలోనే వళ్ళంతా చచ్చిపోయినట్టయింది, రాఘవరావుగారు కానే

వైద్యచేస్తానంటే ! చూపుకి అచ్చు ఆయుర్వేద వైద్యుడిలా ఉన్నాడుకూడా. అంత చీకట్లోనూ అతను నాకు గజం పొడువున్న ఆముదం గ్లాసుతోటీ తాటికాయంత లేహ్యం ముద్దలతోటీ కనిపించేడు కాబట్టి కడుపునొప్పి సాకు వదులుకున్నాను. ప్రస్తుతం నేను చెయ్యవలసింది స్నానం. చెయ్యలేనిది స్నానం. అప్పుడు నేను చేసిన పాపం చెప్పినా పోదు. ఆ వేళ మొదట అక్కడున్న వారం రోజులూ నేను స్నానం చెయ్యలేదు. రోజూ బాత్‌రూమ్‌లో కూర్చోవడం, మొహం కాళ్ళూ చేతులూ కడుక్కొని, నుదుటిమీద జుత్తు కొంచెం తడుపుకొని, పేస్ట్‌తో శుభ్రంగా పళ్ళుతోముకొని, బట్టలు మార్చుకుని వచ్చేసేవాన్ని. ఈ రహస్యం మా వారిక్కూడా చెప్పలేదు. వెక్కిరిస్తారని కాదు. నేను చేసినపని తెలిస్తే నన్ను నూతిదగ్గిరికి లాక్కెళ్ళి గేదెను కడిగినట్టు కడిగేస్తారు.

నా అనుమానం నిజమైంది. బాత్‌రూమ్‌లోంచి బైటకొచ్చేనో లేదో రామారావుగారు అడిగేరు "ఆసనాలు ఏమైనా వేస్తావా ? పాలిచ్చేముందు గుర్తుచేయడం మరిచిపోయేను క్షమించు"

వేస్తానన్న అబద్ధం, వెయ్యనన్న నిజం చెప్పలేక "మా ఊళ్ళో స్కిప్పింగ్..." అని గొణిగేను.

"యూ మీన్ స్కిపింగ్ అన్నారు 'పి' వత్తకుండా ఈ ముసలాయనకి ప్రొనన్సియేషన్ పిచ్చొకటుందన్నమాట.

"స్కిపింగ్ మంచిదే కాని ఇవేవీ ఆసనాల సాటిరావు. స్వామి సహజానంద రాసిన పుస్తకం నా దగ్గిరుంది. నీకు

గిఫ్ట్‌గా ఇస్తాను. అది చదివి నువ్వు ఆసనాలు వెయ్యి మీ ఆయనచేత వేయించు ఇంతకీ మీ ఆయన బొత్తిగా టెన్నిస్ కూడా మానేసినట్టున్నాడు," అని ఆగేరు. ఈ సహజానంద అనుకోని గండం.

ఏట్లో కొట్టుకుపోతున్న వాడికి పాము చుట్టుకున్నట్టుంది నా పరిస్థితి.

"సహజానంద అంటే నీ కెవరో తెలిసినట్టు లేదు. అతగాడు చచ్చిపోయేక యిరవై రోజులవరకూ అతని శవం పువ్వులా ఉందిట."

"ఆ తర్వాత కాయమైపోయిందా ?" అడిగేద్దా మనుకున్నాను. ఇంతకీ నేను చచ్చిపోయేక నా శవాన్ని ఎవరూ దాచాలన్న కోరిక నాకు లేదు.

ఈ రామారావుతో వ్యవహారమంతా దొంగ యుద్ధంలా వుంది. ఎప్పుడు ఎక్కడ కొడతారో తెలియదు.

"దైవ ప్రార్థన ఏమైనా అలవాటుందా ?" అని అడుగుతా రనుకున్నాను. కాని మళ్ళీ నాదే తప్పు. "సీత స్నానం కూడా అయిపోయినట్టుంది.. ఇద్దరూ వాకిట్లో ముగ్గులు పెట్టండి. కంటికీ, వంటికీ కూడా మంచిది. నల గంట కూడా పట్టేరు." అని అతను అక్కణ్ణుంచి వెళ్ళి పోయేరు.

మరో విపత్తు. చిన్నప్పుడు పెట్టిన ముగ్గులు కిందటి జన్మలో పెట్టిన ఛాటిల్లా లీలగా గుర్తున్నాయి. వారి ప్రతి

కల్లో టేబుల్‌క్లాత్ మూలలకూ-ముగ్గులూ సెక్షన్ చూడడం అశ్రద్ధ చేసేను.

ఇంతలో సీత రెండు ముగ్గు డబ్బాలతో వచ్చింది. ఆ యింట్లో అన్నింటిలాగే అవికూడా పెన్సుసై జులో ఉన్నాయి. ఒక్కొక్కదానిలో మూడు వీశెల నూనె పడుతుంది.

ఒక డబ్బా నా కిచ్చి "మితాయి పొట్లం మీ కొచ్చా?" అని అడిగింది. కొంచెం పరాగ్గా వున్నానో ఏమిటో ఆ అమ్మాయి అన్న విషయం నాకు అర్థంకాలేదు.

"పోనీ సీతమ్మవారి పాదమో?" అంది అప్పుడు అర్థం అయింది అవన్నీ ముగ్గుల పేర్లని.

నిజానికి నాకు వచ్చినది డైమన్ ముగ్గుతో సహా మూడు, వాళ్ళ వాకిట్లో మూడు. వాళ్ళ వాకిట్లో మూడు వందలమంది కన్నెపిల్లలకి ముగ్గుల స్కూలు పెట్టొచ్చు.

"నువ్వే పెట్టు, చూసి నేను పెడతాను." ఆ పిల్లకి పెళ్ళి కాలేదు ఆసనాలు వేసి, ఆవుపాలు తాగి మహా ఆరోగ్యంగా వుండేమో పిచ్చి పిల్లలాగ గెంతుతూ అవలీలగా రకరకాల ముగ్గులు పెడుతున్నాది, నేను ఆల్సో రేన్.

తెల్లారేవరకు ఒంగి ముగ్గులు పెడుతూనే వున్నాం. అదేం వాకిలోగాని అర ఎకరా ఉంది. ఎంతసేపు పెట్టినా తరగదే! అందుకే పల్లెటూరి వాళ్ళకి ఒళ్ళురాదు. కాని — అసలు ఒంగడమే అలవాటులేని, ముగ్గులయ్యేక, తిన్నగా నిల్చుందామంటే నడుం పైకి లేవదే! ముగ్గుల గండం దాటేనో లేదో,

"సూర్యోదయం అయేక వేసిన పక్కవుంటే పరమ దరిద్రం ఎప్పుడొచ్చేరోగాని-మా వెనక నిల్చున్న రామారావుగారు, భక్తిరంజని తారస్థాయిలో పెడుతూ, వెంటనే వెళ్ళి పిల్లల్ని లేవమని మాకు పురమాయించేరు. అంత చిన్న వయసులోనే ఇంత బద్ధకం వుండకూడదనీ, తెల్లారుజామునే లేపి రోజూ ఏ దండీలో, బస్కీలో (ఆడపిల్లలచేతకూడా !) తీయించమనీ, ఇప్పుడు గనక వాళ్ళకు బద్ధకం బలిసిపోతే, మరి వాళ్ళనింక దేవుడు కూడా బాగుచెయ్యలేడనీ, ఎవడూ పెళ్ళి చేసుకోడనీ వగైరా సలహాలు ఇస్తూనే వున్నారు నేను మేడ ఎక్కుతున్నంతసేపూ.

ఏమిటిది ? మేడా ! సింహాచలం కొండా ఇన్ని మెట్లేవిటి అనిపించింది నా ప్రాణానికి. లేచి రెండు గంటలపైనే అయినా అరకప్పు కాఫీ అయినా కడుపులో పడలేదేమో కాళ్ళు లొటలొటలాడిపోతున్నాయి. కళ్ళు కూడా తేలిపోతున్నాయి. మెట్లు కదిలి పారిపోతున్నాయి. రేపటినుండి ఈ కాఫీ కేదైనా ఏర్పాటు చేసుకోకపోతే నా ప్రాణం ఇక్కడే హరీమంటుంది. సగంపాలు పారబోసినా, సగమైనా తాగేను కదా మరి యీ రసమేమిటి ! పాలలో పోషక పదార్థాలే గాని, హుషారు లేదు కాబోలు ఎలాగైతేనేం అరగంట ప్రాకి డేకి మేడెక్కేను.

ఇంటిదగ్గరైతే స్కూలు టైమైనా లేవని పిల్లలు అప్పుడే లేచినట్టున్నారు. ముసుగులోనే కబుర్లు చెప్పుకుంటున్నారు. అలా ముసుగుల్లో పడుకున్నవాళ్ళని చూడగానే

నాకు కోపమూ, అసూయా వచ్చేయి. "లేవండి, లేవండి పై వాళ్ళింటికి వచ్చినప్పుడైనా పెందరాళే లేవద్దా ? వాళ్ళేమనుకుంటారు ?" అన్నాను.

"ఆలశ్యంగా లేచేం అనుకుంటారు" అంది చిన్నది. అది తను అన్న ప్రతిమాటా జోకే అనుకుంటుంది వాళ్ళ నాన్నలాగ.

"అమ్మొయ్యో పాపం, పసిపిల్లవమ్మా ఇన్నాళ్లూ చదివి, ఎంత అలసిపోయేవో, ఒళ్ళు తెలికుండా పడుకున్నారు అని కూడా అనుకోవచ్చు" అంది పెద్దది.

"పై వాళ్ళింటికెళ్తే స్కూలుండదు. లేవడానికి స్కూలుండదు" అంది రెండోది. మళ్ళీ దానికి ఆర్నెల్లకే తిట్లతో సహా అన్ని మాటలూ వచ్చేసేయి.

ఇదే మా ఇంటిదగ్గరైతే వాళ్ళ మాటలకి నవ్వేసి వెళ్ళిపోయేదాన్ని. కాని ఇప్పుడు "అశక్తి, దుర్జనత్వం" అని నీరసంమీద కోపం వచ్చేసింది. వెంటనే వాళ్ళ ముసుగులు లాగేసి "బావుంది, బావుంది, లేవండి. ఆడపిల్లలకంత నిద్రేమిటి ? వాళ్ళకి బుద్ధి లేకపోతే వాళ్ళమ్మకైనా వుండొద్దా అంటారు" అంటూ వాళ్ళ రెక్కలు పుచ్చుకొని లేవదీశాను.

"మా మాటెప్పుడూ చెప్పలేదు కాని నీకు లేదం టారు నాన్న" అంది చిన్నది.

వాళ్ళను లేవదీశేనేగాని వెంటనే కింద వేపపుల్లల

తతంగం జ్ఞాపకం వచ్చింది. నీళ్ళని వాటి బారినుండి రక్షించక పోతే నీళ్ళు ఆ ముసలాయనతో వాదన పెట్టుకుంటారు. మేడంతా వెతికాను ఎక్కడైనా నీళ్ళున్నాయేమోనని, రాత్రి తాగడానికి పెట్టిన కూజాలో నీళ్ళు కాక యింక చుక్క కూడా లేవు. గుంట లిద్దర్నీ రెక్కపట్టి ఈడ్చుకెళ్ళి డాబామీదే, ఆ నీళ్ళే సర్ది మొహాలు కడిగించేశాను.

"కిందకెళ్ళి కొంచెం వేణ్ణీళ్ళు పట్రా నువ్వు మంచి అమ్మవిట" పెద్దది బులాపు చేసింది.

"అబ్బా. యింత చన్నీళ్ళిలా కడుక్కోవాలి బాబూ పళ్ళు టైపు కొట్టేస్తూంటేను" చిన్నది గుణిసింది.

"టైపూ లేదు, షార్టుహేండూ లేదు. నోరు మూసుకొని కడగండి నీలాంటి వాడేనట ఇంట్లో పెళ్ళాం లేకపోతే ఒసే అని పిల్చేడుట. వేణ్ణీళ్ళే లేకపోతే తేవడం ఏమిటి ? గబ గబా కానిచ్చి కిందికి పదండి. పాలు తాగుదురు గాని," అంటూ పక్కలన్నీ ఎత్తేశాను. అతనుగాని పైకొచ్చి మా పక్కలవల్లె దరిద్రం వస్తుందంటాడేమోనన్న భయంతో, పిల్లలికి కాఫీ అలవాటు చెయ్యనందుకు నన్ను నేనే అభినందించుకున్నాను.

మేము కిందకి వెళ్ళేసరికి రామారావుగారు కాంపోజిషను పుస్తకాలు కాబోలు దిద్దుకుంటున్నారు. అతని కంట పడితే వాళ్ళని కూడా వెంటనే స్నానం చెయ్యమంటారేమోనని భయంవేసి, వంటింట్లోకి వెళ్ళమని సంజ్ఞ చేసేను పిల్లలకి. నా సంజ్ఞలు ఎప్పుడు పాటించాలో ఎప్పుడు అక్కర్లేదో

మా వెధవలకి బాగా తెలుసు. సీత ఎక్కడుందో తెలిస్తే బావుంటుంది, మావారి జాడలేదు. "సీత ఎక్కడుందో" నాలో నేను అనుకుంటున్నట్టు గొణిగేను.

"సీతా! వస్తుంది. అలా కూర్చోవమ్మా పరవాలేదు. మా కోడలెంతో నవ్వా అంటే నాకు. సీత పెరట్లో కూరలు కోస్తోంది అప్పటి కప్పుడు కోసిన కూరల్లో విటమిన్లు ఎక్కువగా ఉంటాయి కదా ఫ్రెష్ గా వుంటుంది. మీ కేం వుంది, పట్టణాల్లో వారం క్రితం కోసినవి యివేళ తింటారు. అవి తిన్నా ఒకటే తినకపోయినా ఒకటే."

"ఈసారి నుంచి తినడం మానేస్తాలెండి," అనలేదు నేను. నాకు విపరీతంగా నిద్ర వస్తోంది - మా ఇంట్లో ఎప్పుడైనా తెల్లారు జామున లేవ్వాలసి వస్తే, అసలు మేమా రాత్రి పడుకోం కబుర్లు చెప్పుకుంటూనో, చదువుకుంటూనో, అధమం దెబ్బలాడుకుంటూనో మేలుకొనే వుంటాం. పొద్దున ఆరులోపల గాని లేస్తే యింక ఆ రోజంతా డబుల్ టైఫాయిడ్ వచ్చినంత నీరసంగా వుంటుంది. అంచేత నేను నిల్చునే నిద్రపోతానేమో నన్న భయంతో కుర్చీలో చతికిలబడ్డాను. పెద్దాయన ముందు కూర్చోవడం ఎందుకులె అన్న పెద్దరికాన్ని నా నీరసం జయించేసింది. రామారావుగారు భక్తి రంజని, పొలం పనులు వింటూనే కాంపోజీషన్లు దిద్దుకుంటున్నారు. ఈయనకీ మా పెద్దమ్మాయిలా రేడియో, బేగ్రౌండు మ్యూజిక్ లా వుండాలి కాబోలు, ఎటొచ్చీ మా

అమ్మాయి — ఏ శ్రీలంక బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ కా వ్యాపార విభాగ్ పై - వింటుంది - ఇతను — ఆకాశవాణి విజయవాడ — వింటున్నారు.

"ఏది పేళ్ళింకా రాలేదా ?" అన్నారు మావారూ, జగన్నాథాల నుద్దేశించి

"వచ్చినట్టు లేదు" వరండాలోకి చలిగాలి ఝుంయ్ మని వేస్తోందేమో — వేపగాలి పీలిస్తే వెయ్యేళ్ళు బతుకు తారట అంచేత వాకిలంతా వేపతోట వేయించేరు. నా కసలు నోట్లోంచి మాట రావడంలెదు, గమకం తప్ప.

"వచ్చి వుండర్లే నేను మా వాడికి ఎంత కష్టపడి మప్పేననుకున్నావ్ యీ మార్నింగ్ వాక్. ఈ వయసులో గనుక రెగ్యులర్‌గా తెల్లారు జామున కనీసం మూడు మైళ్ళు నడిస్తే యింక వాడి శరీరం ఇనుమే. డయబెటిస్ రమ్మన్నా రాదు, తుమ్మనైనా తుమ్మదు. అఫ్ కోర్సు మిా ఆయన యిక్కడున్నన్నాళ్ళూ వెళ్ళే వాడనుకో. ఇప్పుడా అలవాటు తప్పినట్టుంది మళ్ళీ కల్టివేట్ చేయించు. నువ్వు కూడా వెళ్ళినా తప్పు లెదనుకో. కాని ఆడవాళ్ళకి ఇంట్లో పన్లుంటా యేమో !" పుస్తకాలు దిద్దుతూ, రేడియో వింటూ నాతో మాట్లాడుతున్నారు, ఇతనికి అష్టావధానం అతి ఈజీ.

ఏం మాట్లాడాలో తోచక "ఊఁ" కొడ్తున్నాను కథ వింటున్నట్టు. ఇంతలో జగన్నాథం, మావారు దేవుడిలా ప్రత్యక్షమయ్యేరు - అందుకేనేమో మొగుడ్ని పతిదేవు డంటారు.

'మీ మార్నింగ్ వాక్ అర్థం నాకు తెలుసులే అన్నట్టు చూశేను వాళ్ళవేపు - హోటల్లో అరగంటకోసారి కాఫీ తాగటం సిగరెట్లు కాల్చుకోవడం, ఎప్పుడు విసుగొస్తే అప్పుడు లేచిరావడం — యింతే కదా.

"రేపటి నుండి నన్నూ తీసికెళ్ళండి మీతో. నాకూ ఈ మధ్య ఒళ్ళు తెగ వచ్చేస్తోంది" అన్నాను మా వారితో. నవ్వకుండా వుండడానికి విశ్వ ప్రయత్నం చేస్తూ.

"అఫ్కోర్సా అబ్బాయ్. పాపం అమ్మాయిని కూడా తీసికెళ్ళండి రేపటి నుంచి" ఆర్డరు వేశేరు రామారావుగారు. పాపం తన పాఠం అంతవేగం నా నెత్తి కెక్కినందుకు సంతోషిస్తూ.

మావారూ, జగన్నాథం మొహాలు చూసుకున్నారు. తరవాత నా వేపు కోపంగా చూశేరు. ఆడదాని నవ్వు— అస హాయంగా వున్న మొగాడ్ని ఎంత రెచ్చగొడుతుందో నా కప్పుడే అర్థం అయింది. అయినా మావారి ప్రెసెన్స్ అఫ్ మైండ్ చెప్పుకోతగ్గది. వెంటనే "ఆ చీకట్లో ఆడదానివి నువ్వు రావడమేమిటి? పైగా నీకు కుక్కపిల్ల చలి. నువ్వేం నడుస్తావు యీ చలిలో?" అన్నారు.

"ఓ యస్, అలాగే తీసికెళ్తాం రా." అనేస్తారేమో నని భయపడి ఛస్తోన్న నాకు ఆ మాటతో ధైర్యం, వీళ్ళతో పట్టు పట్టాలన్న సరదా కూడా కలిగేయి. ఏదో వాళ్ళని ఏడిపిద్దామని అన్నానే గాని, నిజంగా నేను చలిలో బైట కాలుగుమ్మ పెట్టగలనా? అరగజం దూరం నడవగలనా?"

"ఆఁ ! సింగినాదం, చీకటేఁవిఁటి ? మీకు లేని చీకటి నాకేనేఁవిఁటి ? అంతగా అయితే టార్చ్ తీసికెళ్తాం. ఇంత సేపూ ముగ్గులు పెట్టలేదూ ! అప్పుడు లేని చలి నడవడానికుంటుందా ?" రెచ్చ గొట్టేను.

జగన్నాథం నా మాటల్లోని అల్లరి పసిగట్టినట్టున్నాడు. "రేవటి సంగతి కదా తరవాత చూసుకుం .." అతను మాట పూర్తి చేసేలోగా వంటింట్లోంచి "ఢాం" అన్న పెద్ద చప్పుడూ, మా అమ్మాయి కెవ్వుమన్న కేకా వరసగా వినిపించేయి. అందరికంటె ముందు పరిగెత్తింది నేనే. వంటిల్లంతా పాల సముద్రంలా ఉంది. మధ్యలో పాము మీద విష్ణుమూర్తిలా చిన్నది పీటెక్కి నిల్చుంది, చేత్తో పాల గ్లాసు పట్టుకొని. పెద్దదాని కాళ్ళ దగ్గిర పాలగ్లాసు పడుంది. దాని కాలు బొటన వేలు చితికి రక్తం పాలతో కలిసి పారుతోంది. అది ఏడవడం కూడా మరిచి పోయినంత బెదిరిపోయింది.

"మరి అక్కేమో పాలు తాగుదావఁని గ్లాసు తీసింది. చెయ్యి చురికిందట గబుక్కున ఎత్తేసింది గ్లాసు," చిన్నదే సంజాయిషీ చెప్పుకుంది.

ఎత్తేక ఏం చేస్తుంది ? పాలు లీటరు బరువూ, గ్లాసు పీశెడు బరువూను. మా ఇంట్లో కప్పుల్తో తప్ప తాగరు పిల్లలు.

మమ్మల్నందర్నీ చూసేక దానికి ఒంటిమీదకి తెలివి వచ్చినట్టుంది, అప్పుడు లంకించుకుంది ఏడుపు. దాన్ని

ఓదార్చి, కాలు కడిగి డాక్టరు దగ్గరికి మోసుకు పోయేరు మా వారు, జగన్నాథం. నాకేవిటో మనసంతా చికాగ్గా అయిపోయింది. ఏదో సరదాగా నాలుగు రోజులు గడిపి పోదా మని వస్తే నిక్షేపం లాంటి పిల్ల కాలు పచ్చడై పోయింది.

"అంతేనమ్మా, మన చేతిలో ఏం లేదు. ఏ క్షణాన ఏం జరుగుతుందో చెప్పలేం కదా! పిల్ల పాపం లేచిన వేళ ఎలాంటిదో కాని ఎంత దెబ్బ తగిలింది? ఎవరి మొహం చూసిందో కాని" అని జగన్నాథం తల్లి జాలిపడి తరవాత "నీ కింకో చిన్న గ్లాసుతో యిస్తారా పాపా" అని మా చిన్న దాన్ని తీసుకొని పోయేరు. ఆవిడదీ ఆడ మనసే కదా!

వెంటనే మా వెనకనే వున్న రామారావుగారు "అసలైనా యీ కాలం పిల్లలకి అతి సున్నితం, మహా సున్నితమూను. గ్లాసెత్తి పాలు తాగలేకపోతే ఇంక పిల్లేం సంసారాలు చేస్తారు? మా చిన్నప్పుడు ఆ వయసుకే చెరువునుండి గంగాళం అంత బిందెల్తో నీళ్ళు మోసేవారం..." అని ప్రారంభించేరు.

బిందెల్తో నీళ్ళు మొయ్యడం వేరు. బిందెతో పాలు తాగడం వేరు అని ఆయనకు తెలీదు. ఆ తరవాత డాక్టరు దగ్గరి కెళ్ళిన వాళ్ళు రావడం, పిల్లకి స్నానాలు, తలదువ్వడాలూ వగైరాలయ్యేసరికి దగ్గర దగ్గర పదైంది. నేనూ, సీతా చింతపిక్కలాడుతున్నాం. మా యింట్లో అయితే 9-30 వరకూ కాఫీ తాగుతూనే వుంటాం. పదయ్యేసరికి భోజనాలు చేసేస్తాం. భోజనం గాని పదిదాటి పది నిమిషాలు ఆలస్యం

అయితే మా వారికి తలనొప్పి, నాకు గుండెల్లో మంటా, పిల్లలకి శోషా వచ్చేస్తాయి.

"అమ్మా, పదై పోయింది. అన్నం తినేద్దామా?" అంది పెద్దది ఉత్సాహంగా చింతపిక్కలు లెక్క పెడ్తూ. అది భోజనానికి ఒక నిమిషం వుండనూ లేదు ఒక మెతుకు ఎక్కువ తిననూ లేదు.

"అయిపోయింది. పాపా! ఒక్క ఐదు నిమిషాలు బియ్యం కడిగి పడేశాను. సీతా, కూరలు తరిగిచ్చే తల్లీ. పిల్లలు ఆకలంటున్నారు పాపం..." అని కేకేశారు జగన్నాథం అమ్మగారు. వంట ఏ దశలో ఉందో మాకు అర్థం అయిపోయింది. పది గంటలకు అన్నం తినకపోతే యింక తర్వాత మాకు పంచ భక్ష్య పరమాన్నాలు పెట్టినా అక్కర్లేదు. కాని చేసేదేం లేదు కనుక నేనూ, మావారూ, జగన్నాథం కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నాం. పిల్లలూ, సీతా వాకిట్లో కాస్సేపు తిరిగేక పిల్లల్ని సీత దగ్గర ముగ్గులు నేర్చుకో మన్నాను మళ్ళీ అన్నం అంటారేమోనని భయంతో.

"వంటై పోయింది. పీటలూ, కంచాలూ పెట్టు సీతా, పాపం. పిల్లలు ఝామై ఆకలంటున్నారు" అన్న కేకతో మాకు పోయిన ప్రాణాలు తిరిగి రావడం, పన్నెండు కొట్టడం ఒక్కసారి జరిగేయి. ఊరికే కూర్చుని తింటే ఏం బావుంటుందని నేనూ సాయం చేద్దామని వంటింట్లోకి వెళ్ళేను. మా ఇంట్లో వంట నిల్చునే చేస్తాను. వడ్డన నిల్చునే. ఏ పని

వంగి చెయ్యలేను. కుర్చీలో తప్ప నేలని గాని కూర్చున్నా నంటే అంటును నిముషా లయేక నా కాళ్ళు ఎక్కడున్నాయో వెదుక్కోవాలి, అంత తిమ్మిరెక్కి పోతాయి.

సీత చకచకా ఒంగొని పీటలూ, కంచాలూ, మంచి నీళ్ళూ పెడుతోంది. సాయం చేద్దామన్న సత్సంకల్పమే గాని చేసే ఓపిక లేని నేను (సిగ్గుగా) నవ్వేను సాయం చెయ్యనా అన్నట్టు. నవ్వుదా మనుకున్నాను కాని అలా నవ్వలేక పోయాను, ఓపిక పోయింది. "ముందు పిల్లలికి పెట్టు తరవాత మేం మగాళ్ళం తింటాం" అన్న జగన్నాధం కేక వినగానే అతన్ని చేను కూసి చెయ్యక పోవడానికి కారణం నా నిర సమే.

"ఎందుకు లేస్తున్నా, అందరూ ఒక్కసారే తినండి. నేను వడ్డిస్తాలే. సీతా, నువ్వూ కూడా కూర్చోండి." ఆప ద్భాంధవుడిలా అన్నారు జగన్నాధం అమ్మగారు. ఆవిడ అత్త కడుపు చల్లగా, అమ్మ కడుపు చల్లగా!

నాకూ మావారికీ అవసరమైతే పీటలమీద కూర్చుని తినే అలవాటుంది. కాని పిల్లలకి పుట్టిన దగ్గిర్నుంచి టేబిల్ మీల్స్ అలవాటై పోయింది. వాళ్ళని ఆ పీటల మీద కూర్చోపెట్టడానికి యజ్ఞం చేసినంత పనైంది. ఎలాగో నాకు చెరోపక్క కూర్చోపెట్టుకున్నాను ఇద్దర్నీ.

"చేతికి నోటికీ ఇంత దూరమైతే ఎలా అమ్మా!" నెమ్మదిగా గొణిగింది చిన్న. "ఫరవాలేదు. తల కొంచెం

వంచు, సగందూరం తగ్గుతుంది." పెద్దది సలహా యిచ్చింది. నా వీపు వెనక ఇద్దరూ గుడగుడ లాడుతున్నారు.

ఎలాగైతేనేం వడ్డన పూర్తయింది. "భోం చెయ్యండ్రా. ఇప్పటికే లేటయ్యింది" హెచ్చరించేరు ఆవిడ.

ఏం చెయ్యను? నా పిండాకూడు! అన్నీ ఏమిటో నల్ల నల్లగా, ఆకు పచ్చగానూ వున్నాయి. వాళ్ళ ఇంట్లో ఏ పప్పుకూ పొట్టు తియ్యరుట విటమిన్‌లు పోతాయని. బియ్యం కూడా స్వంత రోళ్ళ తోను దంపేస్తారుట !

"ముందు ఒక్క కడిలో ఉసిరి పచ్చడి తినండి కొంచం నెయ్యి వేసుకొని, మొదటి ముద్ద ఉసిరిపచ్చడి తింటే రోజూ, విటమిను 'సి' డెఫిషియన్సీ అసలు రమ్మన్నా రాదు. మన వాళ్ళు అవసరమైనవి తినడం మానేసి తరవాత మందులు మింగుతారు," ఆరోగ్య పాఠం మొదలైంది.

ఓహో ఆ నల్లముద్ద ఏమిటా అనుకున్నాను. ఉసిరి పచ్చడన్నమాట.

"...రోజూ ఆకు కూరలు విధిగా తింటే వందేళ్ళు గ్యారంటీగా బతకొచ్చు. అసలు మనం బతికేది రెగ్యులర్ హాబిట్స్ మీదా, తినే తిండిమీదే కదూ ఆధారపడుతుంది ? తినేది ఆరోగ్యమైనది ఔనా కాదా అని చూడాలి. ఆ తినే దేదో టంచన్‌గా టైముకి తినాలి. ఆకు కూరలూ, పాలూ, పళ్ళూ రోజూ ఎంత తక్కువ తీసుకుంటే అంత మంచిది. కారం ఎంత తగ్గిస్తే అంత మంచిది. అన్నం తక్కువా, కూరలు ఎక్కువా తినాలి. నేను చెప్పిన పద్ధతి ఫాలో

అవండి. ఐ విల్ గ్యారంటీ యు ఎ హండ్రడ్ ఇయర్స్ నూరేళ్ళు ఎందుకు బతకరో నేను చూస్తాను—" పాఠం కంఠతాపట్టినట్టు అవుతూనె వుంది.

చుక్కకూర పప్పూ, బచ్చలి పులుసూ, గోంగూర పచ్చడీ, దేంట్లోనూ అసలు మిరపకాయ ముక్కైనా కని పించలేదు. దిష్టితీసి పోసి వుంటారు అన్నీ ఉప్పు చప్పగా, పసరు పసరుగా వున్నాయి. మూడోవారు స్కాచ్ హిమాలయ విషం ఇచ్చినా, విస్కీ ఇచ్చినా ఒక్కలాగే గడగడా తాగేసారు. మధ్యలో "ఈ పప్పు ఎలా చేసేరో కనుక్కో. ఈ ఉసిరి పచ్చడి ఎలా పెట్టేరో అడుగు" అని నాతో అంటూ పనిగట్టి తెగ మెచ్చుకుంటున్నారు. ఎటొచ్చీ అన్నిటి దగ్గరా పేచీ పగును నాకే. ఏదీ గొంతుక దిగడం లేదు. పైగా కలపం పస్కా పెట్టడం. ఆరోగ్య సూత్రాలు దేవుడెరుగుగాని ఈ తిండి తినడానికా వంద ఏళ్ళు బతకడం.

వడ్డించి ఐదు నిముషాలు అయినా పిల్లలు ఏదీ ముట్ట లేదు.

"ఏం కావాలి తల్లీ మీకు?" అని ఆప్యాయంగా అడిగేరు జగన్నాథం తల్లిగారు.

దసరా పద్యాలు పాడేవాళ్ళలా ఒక్కసారి ఇద్దరూ "అన్నం" అన్నారు.

నాకు తల్ల కొట్టేసినట్టనిపించింది.

"అదీ అన్నమేనమ్మా" అన్నారు జగన్నాథం అమ్మగారు.

"ఏదీ? ఇదా?" అంది పెద్దది,పప్పు చూపిస్తూ.

"మా ఇంట్లో అబద్ధాలాడం" అంది రెండోది, తెలివికీ, ధారాళానికీ వాళ్ళ తండ్రికి వారసురాలనని దాని నమ్మకం.

ఆ ఎఱ్ఱముద్ద అన్నమేనని వాళ్ళకి నమ్మించడానికి ఉపక్రమించేను. ఇక్కడ బియ్యం దంపించుకుంటారని బోధ పరచేను.

"ఎందుకూ అంది" మా రెండోది.

"మనింట్లో దంచుకుంటామా?" అడిగింది పెద్దది.

ఎవరూ చూడకుండా ఒక తొంటిపిక్క పెట్టి "అలా చేస్తేనే ఆరోగ్యం" అని అన్నాను.

తొంటిపిక్క పని చేసింది. పిల్లలు భోజనానికి ఉపక్రమించేరు—

"అదీ, పిల్లలకి అలా ప్రతీది బోధపరచాలి" అని రామారావుగారు మెచ్చుకున్నారు నన్ను.

కడుపునిండా మజ్జిగ అన్నం తినేద్దా మనుకున్నాను. ఆ మజ్జిగ చూసేక యింక బతకలేనన్న నిర్ధారణ కొచ్చేశాను. గిన్నెలో ఏముందో కనిపించలేదు, పైనంతా కొత్తిమీరి ముక్కలూ, కరివేపాకు ముక్కలూ, పచ్చిమిరప,

అల్లం, శొంఠి చెక్క తేల్తున్నాది. నోట్లో పెట్టుకుంటే సాయంత్రంలోపల ఎవర్నో ఒకర్ని కరిచేయడం ఖాయం. అంత ఫుల్లగా ఉంది. మజ్జిగ పులుపు, నిమ్మకాయ పులుపు పోసీ పాలు లేవేమో, మజ్జిగ సర్దలేదు అనుకుంటే తప్పకుండా క్షమించవచ్చు. కాని ఒక్కొక్కరు శేరు పాలు తాగుతున్నారు! ఇదీ ఆరోగ్య సూత్రమే అయి ఉండాలి.

మజిగ దగ్గిరకి వచ్చేసరికి రామారావుగారు ఏదో శ్లోకం చదివేరు. "భోజనకాలే...నారాయణస్మృతి" అనుకున్నాను. నన్ను అలా అనుకోని సంతుష్టి పడనియకుండా ఆ శ్లోకానికి అర్థం చెప్పేరు. ఆ శ్లోకంలో మజ్జిగలో వెయ్య వలసిన సామాన్ల లిస్టు వుంది. ఆ సామాన్లలో సగంనేనెప్పుడూ వినలేదు అవన్నీ వేసిన మజ్జిగ బ్రహ్మకి కూడా దొరకదట. శ్లోకం మళ్ళీ చదవమన్నారు మావారు. శ్లోకం చదవటమే కాకుండా నీకు సంస్కృతం వచ్చును కదటోయ్. తర్వాత రాసి ఇస్తాన్లె" అని రామారావు హామీ ఇచ్చేరు. మా ఆయన హిపక్రసీ చూస్తె నాకు వళ్ళు మండిపోతోంది.

మజ్జిగలో యివన్నీ వేసుకుంటే అందులో వున్న దోషం పోతున్నది" సందేహ నివృత్తి చేశేరాయన.

ఇలా వేసుకుంటే నేనే పోతాను. రోగి పోతే రోగమే లేదు.

భగవాన్! ఈ ప్రకారం వారం రోజులు!!! ఇదేదో ప్రకృతి చికిత్సాలయంలో వున్నట్టుంది. కాని శల వల్లో సరదాగా వున్నట్టు లేదు. ఈ ప్రకారం రాత్రికూడా

తింటే రేపటినుండి మా వారు నన్నెత్తుకొని మేడ ఎక్కించి దింపాల్సిందే-నాకు శక్తి వుండదు. దీనికేదో యాంటీడోట్ చూసుకోవాలి! పైగా మజ్జిగ అన్నంలో అరగజం పొడవు అరటి పండు తినమని వేసేరు నేనసలు దేవుడి ప్రసాదమైనా సరే అరటిపండు తినను. పైగా నీళ్ళ మజ్జిగా అన్నం ఓ అవకాయ ముక్కైనా లేకపోతే దిగదు. సిగ్గేమిటి?" అడి గేసేను. "మీరు ఏ రకం ఆవకాయ పెట్టుకుంటారు?" అని ఏ రకం వున్నా వెయ్యండి అని అర్థం వచ్చేటట్టు.

"ఆవకాయలు తినే మీరంతా ఇలా తయారవు తున్నారు అంతంత కారం తింటే పేగులు కురుపులై పోతాయి. దాంతో హైపవర్ ఎసిడిటీ. గేస్ట్రిక్ కంప్ల యింట్సు వగైరాలు వస్తాయి. మా యింట్లో ఆవకాయ సంబంధం అసలు పెట్టనివ్వను" పాఠం మళ్ళీ మొదలైంది.

ఆవకాయ ఆశకూడా పోయింది. ఏదో ఒకటి తినక పోతే పీకమీదనుంచి ఎవ్వరైనా లేవదియ్యాలి. అంచేత కళ్ళు మూసుకొని పురుట్లో మా అమ్మమ్మ పెట్టిన శొంఠిగుండ అన్నం ఎలా మింగేనో-అలా మింగేను నోటికి రుచి తెలీ నంత గబగబా పొద్దున తాగిన పాలు ఇంకా గొంతులోనే వున్నాయి. పోన్లె ఈ మజ్జిగతో కలిపి తోడుకుపోతాయి అనుకున్నాను. ఎలాగైతేనేం అన్నం యజ్ఞం పూర్తిఅయింది.

పిల్లలు మేడమీదకి పోయేరు పెద్దవాళ్ళం అందరం ముందు హాల్లో కూర్చున్నాం. చాపలు వేసుకొని పొద్దుటి నుంచి తిండి సరిగాలేదు , తెల్లారకుండా లేవడం నిన్నంతా

ప్రయాణం—ఇవన్నీ కలిపి నా మొహం పీక్కుపోయింది. గోడకి నమస్కారం చేసివేసేను. రామారావుగారు మాత్రం హాలు మధ్య మఠం వేసుక్కొని గుళ్ళోలింగంలా కూర్చున్నారు.

"అమ్మాయి మొహం వాడినట్లుగా నీరసంగా వుండేం ఏంటి? అన్నం కూడా సరిగా తినలేదు. మనిషి వాడినట్లు కనిపిస్తోంది. కొడుకుగారి పుతతాడేమిటి అమ్మాయి?" జగన్నాథం అమ్మ నవ్వుతూ అని మావారువేపు చూసేరు. మావారు "అదేమో బాబూ—నాకేం—తెలీదు" చూపొకటి నామీద విసిరేరు.

సిగ్గులేకపోతే సరి. నా సంగతి తెలిసుండే వేళాకోళం వెకిలిత నవ్వాను.

"నా కొడుకు సంగతి దేవుడెరుగు! ఇంకా ఇలాగే వుంటే నేను మావారి రెండో పెళ్ళానికి కొడుకై పుట్టేస్తాను" అనుకున్నాను.

ఇంతలో ఒక పెద్ద తమలపాకులు "పాందాన్" డబ్బాతో వక్కపొడీ, సున్నం వగైరా తెచ్చి మా ముందు పెట్టింది సీత.

"తాంబూలం వేసుకొండర్రా" జగన్నాథం ఆకులు తీసుకుంటూ అన్నాడు.

"నాకసలు అలవాటులేదు" బితుగ్గా అన్నాను వక్కపొడి తీసుకుంటూ.

"పోనీ ఇప్పుడు చేసుకో, అన్నం అరగడానికి తాం

బూలం వేసుకొనితీరాలి విధిగా. మన పూర్వులు కర్పూర తాంబూలం వగైరాలు వేసుకునేవారు. మనకేం వుంది? మామూలు తాంబూలమే. అయినా జీర్ణశక్తి —"రామారావుగారి పాఠం వారపత్రిక సీరియల్ లాంటిది.

అసలు నేనేమైనా తింటేగదా జీర్ణం అవడానికి ఆకులు వేసుకుంటే గొంతుకలో పట్టేస్తుంది నాకు.

"మా ఆవిడకి మంచి అన్నమేదీ సహించటం లేదు, వక్కపొడి మాత్రం నవుల్తుంది" అన్నారు మావారు, ఈయన్ని చంపేస్తె ఏవన్నా పాపంవుందా !

"చూడమ్మాయ్ వేసుకుంటే ఆకులు కలిపి వేసుకో. అంతేగాని ఒట్టి వక్కపొడి వేసుకుంటే రక్తం విరిగిపోయి పాండు రోగం పట్టుకుంటుంది"— నవుల్తున్న వక్కపొడి ఉమ్మెయ్యాలో, మింగెయ్యాలో తెలీలేదు నాకు-పట్టుకుందంటే— అలా పాఠం చెప్తూనే అప్పటి కప్పుడు మేకలా అరకట్ట ఆకులు నమిలేశేరు రామారావుగారు, వక్కపొడి ఎక్కువైనదని ఆకులూ, ఆకులెక్కువైయ్యాయనిసున్నపుముద్దా, ఈ రెండూ ఎక్కువయ్యాయని మళ్ళీ వక్కపొడీ, యిలా నవులుతూనే వున్నారు, నేనసలే నీరసంమీద వున్నానేమో — వాళ్ళు మాట్లాడుతున్నా చాపమీదే నడుం వాల్చి అలా నిద్దర పోయేను, బహుశా నాకు నిజంగానే కొడుకు పుడతానను కున్నారేమో ఊరుకున్నారుగాని లేకపోతే "అన్నం తినగానే నిద్ర పరమదరిద్రం" అని రామారావుగారు నన్ను లేపేసి వుందురు.

నాకా నిద్రలో — గంగాళాల్తో కాఫీ, జాడీల్తో ఆవకాయ కనిపించేసేయి. నేను మళ్ళా నిద్రలేచేసరికి సాయంత్రం ఐదు కావస్తోంది. అసలు నా అంతట నేను లేవలేను. "ఎవరో ఫ్రెండును దగ్గరికి వస్తావని చెప్పే. లే, లే. వేగం ఈ పూటవు' అని మావారే లేపేసేరు. అసలు నా కెక్కడికీ కదలాలని లేదు. మా ఊళ్లో అది కాఫీకైను అర్థంలుగా అనకపోతే కాఫీ పడకపోతే లాభంలేదు. ఆ మాటే మా వారితో అన్నాను ఆయన అప్పుడు మంచివారే పాపం. "ఒకటేఫల్లో హోటల్లో తాగుదాం లే రా" అన్నారు తాగినా తాగకపోయినా, తాగుతానన్న హుషారు నన్ను పావు గంటలో తయారయ్యేట్టు చేసింది. పిల్లలిద్దరూ సీత దగ్గర ముగ్గులు నేర్చుకుంటూ ఉన్నారు. బతికేం అనుకున్నాను — ఇప్పుడు వాళ్ళు గోడీచేస్తూ కూర్చుంటే కాఫీకి ఆలశ్యం అవుతుంది. కడుపుం పుట్టిన వాళ్ళే బరువైపోవడం అంటే యిదే కాబోలు !

ఆ సాయంత్రం ఐదున్నరకి నేనూ, మావారూ స్నేహితుల ఇంటికి బయుల్దేరేం. త్రోవలో ఆ పల్లెటూళ్లో ఉన్న ఒకే ఒక పాక హోటేలుకి వెళ్ళేం. కాని తానొకటి తలుస్తే హోటలు వాడొకటి చేస్తాడు కాబోలు — అది పల్లెటూరవడం వల్ల సాయంత్రం పాలు ఆరు దాటితేగాని తియ్యరుట. ఆవేళ పొద్దుటపాలు ఇందాకనే విరిగిపోయాయిట "అంచేత ఆరు దాటేక రండి బాబూ మాంచి కాఫీ ఇస్తాను" అన్నాడు హోటలువాడు. అప్పటివరకు బతికుంటే వస్తాంలే అనుకుంటూ ఉసూరుమంటూ ఫ్రెండింటికి వెళ్ళేం.

వాళ్ళతో మాట్లాడుతున్నానేగాని ఏం మాట్లాడుతున్నానో తెలియడంలేదు. అస్తమానం వాచీ చూస్తున్నాను. ఆరెప్పుడవుతుందా అని. పావుగంటయ్యింది, ఇంతలో ఆ ఫ్రెండు భార్య కప్పుల్తో కాఫీ తెచ్చింది. నా సంతోషం ఏమని వర్ణించను? అది అనుభవించాలీ గాని చెప్ప నలవికాదు. ప్రొద్దుటినుంచి ఉన్న నీరసం ఏమైందో పరారు హుషారొచ్చేసింది! “ఏవండేవండీ! మరొక కప్పు కాఫీ ఇస్తారా” అనిఅడగాలనిపించింది.

తిరిగి వచ్చేటప్పుడు ఒక చిన్న (ఇన్‌స్టాంట్ కాఫీ) టిన్నూ, ఒక ఫ్లాస్కూ, ఒక సంచీ ఆ స్నేహితుడి దగ్గర మా వారే పుచ్చుకున్నారు. సంచిలో ఫ్లాస్కూ, టిన్నూ పెట్టి ఇంటికి తెచ్చి మేడమీద మా గదిలో మా వారే పెట్టి ఎవ్వరికీ తెలియనివ్వకు అని వార్నింగిచ్చేరు. ఆ తర్వాత అక్కడున్న వాళ్ళూ పొద్దున్న వాళ్ళిచ్చిన పాలు తీసుకొని, పిల్లల్ని లేపుతానన్న మిషతో మేడ మీదకు పారిపోయి, కొన్ని పాలతో కాఫీ కలుపుకొని తాగి, మిగిలినవి ఫ్లాస్కులో పోసి అరగంట అరగంటకీ మేడమీదకు పారిపోయి, తాగేదాన్ని.

ఆ వేళ మేము తిరిగి వచ్చేసరికి రామారావుగారు భోంచేసి వీధి వాకిట్లో పనిష్‌మెంట్ అయిన సిపాయిలా ఒక్కరూ కవాతు చేస్తున్నారు. అప్పటికప్పుడే ఆయన భోజనం అయిపోయిందట. మా ఆరోగ్యాల మీద మాకు ఏమాత్రం శ్రద్ధవున్నా మాపీ అయిపోయి ఉండేవట. మా ఆరోగ్యాల మీద శ్రద్ధ లేకపోయినా పిల్లలమీద శ్రద్ధ ఉన్నా

అంతేనట (ఆఫ్టర్ సప్పర్ వాక్ ఎ మైల్ ... టు స్లీప్ విత్ ది లామ్) అన్న పాశ్చాత్య సూత్రాల్లో కూడా అతనికి నమ్మకం వుందిట. ఇతగాడు నిజంగా ఇంటర్నేషనల్ మానియక్ (పిచ్చివాడు) అనిపించింది. ఆయన మేష్టారు అవడం వల్ల మనస్సులో ఎర్ర పెన్సిలు ఉంటుంది. దానితో అతను ఎవరు ఏది అన్నా, చేసినా రైటు మార్కో, తప్పు మార్కో పెడుతూనే ఉంటారు.

"భోంచేసి రండి" అనా రాయన.

నేను రాలేను. భోంచేసి దొంగతనంగా మేడ ఎక్కి పోయేను. మావారు మాత్రం వెళ్ళి మరో గంట ఆరోగ్య సూత్రాలు బుద్ధిగా నేర్చుకున్నారు.

ఆ తర్వాత అక్కడున్న వారం రోజులూ కేవలం కాఫీ మీదే బ్రతికేను. ఆ వారంరోజులూ, ఆరోగ్య పాఠాలు అవుతూనే వున్నాయి. ఆ పాఠాల ప్రకారం మేము తినేవన్నీ విషపదార్థాలే. తనువు ధృఢం వుంటేనే మనసు ధృఢం. వగైరా సూక్తులు చాలా నేర్చుకున్నాం. శెలవలై ఇంటికి వచ్చేసరికి నన్నెవరూ పోల్చుకోలేనంత జబ్బుమొహం వచ్చేసింది.

# 3

ఇప్పుడీ జగన్నాథంగారి ఊరు వెళ్ళడం ఘట్టం. అది హాలిడే యూంగ్ కాకుండా కేవలం వసుఫ్ మెంటు అయిపోయింది

నాకు నన్నేవిధంగానూ ఓడించలేని మా వారికి అది గొప్ప విజయం అయింది.

మళ్ళీ జగన్నాథంగారి ఊగనేసరికి నాకు అదతాం జ్ఞాపకం వచ్చింది. క్రితం సారి చిన్నపిల్లలు కాబట్టి నేను చెప్పినట్లు విని నా పరువు కాపాడేరు. ఇప్పుడైతే ఆ ముసలాయన నతో నువ్వెంతని వాళ్ళ హక్కుల గురించి సుప్రీంకోర్టుకు వెళ్ళిపోతారు. అతనికూడా ఇంకా చాపల్యం నన్నేసి వుంటుంది. నా కెంతమాత్రం ఇష్టంలేదు కాని తర్వాత పుట్టిన మొగపిల్లలు మావారి ద్వారా ఇదివరకు మేము వెళ్ళప్పుడు జరిగినవన్నీ చిలవలు పలవలుగా విని ఉన్నారేమో - తప్పకుండా అక్కడికే వెళ్దాం, అదేమిటో మేమూ చూస్తాం అన్నారు. అతని అంతేమిటో తేలుస్తాం అన్నారు వాళ్ళన్న ప్రతిదానికీ మావారు తందాన అన్నారు. "వాళ్ళింటికి వెళ్ళి వాళ్ళ అంతు చూడ్డమేమిటి ? మీకేం పొయ్యేకాలాలు? అతనిల్లు - అతనిష్టం - తప్పు" అని నేను నాలుగు దులిపేను నేను "నువ్వేం భయపడకు. నా పిల్లలికి నీ పోలిక, మీ నాన్న పోలికా రాలేదు, వాళ్లు జంటిల్మెన్. వెళ్దాం. అంతగా ఎప్పుడు వుండలేకపోతే అప్పుడే వచ్చేద్దాం - అన్నట్టు ఎందుకైనా మంచిది ఇన్‌స్టంట్ కాఫీ పట్టుకో నాలుగు బిస్కట్ పాకెట్లు కూడా పట్టుకోండ్రా పిల్లలూ" జడ్జిమెంటు చెప్పేశారు మావారు, మరి అప్పీలు లేదు.

# 4

మెుదత్తానికి మళ్ళీ జగన్నాథం ఊరికివెళ్లేం ఈసారి కుక్కని కూడా తీసుకెళ్ళేం ఎక్సెస్ పాలు తాగడానికి, జగన్నాథమే మమ్మల్ని రిసీవ్ చేసుకున్నాడు. మూడు నిమిషాల్లో రామారావుగారు తువ్వాలుతో చేతులూ, మొహం తుడుచుకుంటూ వచ్చి కుర్చీలో కూర్చున్నారు. మనిషిలో ఎటువంటిమార్పూ లేదు. పూర్వంలాగే L. I. C. ఎడ్వర్టైజ్ మెంటులాగే ఉన్నారు. నా అంచనా రైటయితే అతనికి డెభ్భై ఏళ్ళుండాలి కాని అప్పుడే యాభై వెళ్ళిన వాడిలా ఉన్నారు. పూర్వంలాగే కుర్చీలో వెనక చేరబడకుండానే తిన్నగా మేకు దిగకొట్టినట్లే కూర్చున్నారు. మమ్మల్నందరినీ ఒక్కసారి కలయజూసి "ఎలావుంది నీ ప్రాక్టీస్ డాక్టర్?" అని మా వారిని ప్రశ్నించేరు. "ఇతను డాక్టరు కాదునాన్నా" అని మాత్రం జగన్నాథం చెప్పేడు.

"మొదలయ్యిందీ నేనన్నది కాదనడం? నా కెందుకీ గోల, అమ్మాయ్ రుక్మిణీ నాకు వడ్డించెయ్" అన్నారు.

జగన్నాథం భార్య రుక్మిణి వచ్చి ద్వారంలో అతనికి కనిపించకుండా నిలబడి అతను (రామారావుగారు) అప్పుడే భోంచేసేరని జగన్నాథానికి సంజ్ఞలతో చెప్పింది.

నువ్వు భోంచేసేవేమో ఆలోచించు నాన్నా” అన్నాడు జగన్నాథం.

“ఆఖరికి ఈ స్థితికి దిగజారుతాననుకోలేదు. సాయంత్రంలోగా పెద్దలకి కబురుపెట్టు, పంపకాలైపోదాం. నాకు వండే ఓపిక దానికింకా ఉండదులే” చటుక్కున లేచి వెళ్ళి ముందు వాకిట్లో ఒక చెట్టుకు పాళెం (పళ్లెం) మళ్ళీ తవ్వడం ప్రారంభించేరు.

జగన్నాథంవేపు తెల్లబోయి చూసేం మేమంతా.

“దగ్గర దగ్గర మూడేళ్ళయింది, ఇదే ధోరణి. మీకు రాయటం మానెయ్యాలనే మానేశాను” అన్నాడు జగన్నాథం అతిసర్వత్ర వర్జయేత్.

—: o :—